

నేటి నుంచి రేషన్ కార్డులలో మార్పులు చేర్పులకు అవకాశం

జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుంచి రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు నిమిత్తము అనుమతి మంజూరు చేసినట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రకటించారని సంయుక్త కలెక్టర్ ఎం జాహ్నవి ఒక ప్రకటనలో తెలిపారు. క్యూఆర్ కోడ్ సహిత క్రొత్త రేషన్ కార్డుల మంజూరు చేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల యందు ఏడు సేవలు, కాల పరిమితి కోసం ప్రభుత్వము అనుమతి ఇచ్చినదని తెలిపారు. కొత్త బియ్యం కార్డు జారీ, బియ్యం కార్డులో కుటుంబ సభ్యుని చేర్పు, సభ్యుని తొలగింపు, సరెండర్, చిరునామా మార్పు, తప్పు ఆధార్ సంఖ్య సరిచేయుట వంటి సేవలు పొందవచ్చునని తెలిపారు. నేటి నుంచి బియ్యం కార్డు దారులు తమ కార్డులో తగిన మార్పులు కొరకు తమ సమీపములో గల గ్రామ సచియాలము/వార్డ్ సచివాలయముల సేవల నిమిత్తము సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడు

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్ : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ కొనియాడారు. అల్లూరి వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి, అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతికి అల్లూరి చేసిన సేవలను కొనియాడారు. అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో విప్లవ జ్యోతి అల్లూరి చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జాహ్నవి, డిఆర్ఓ వై.సత్యనారాయణరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.ఆర్.ఆర్.సి.సుబ్బలక్ష్మి, సిపిఓ బి.రామారావు, డి.ఎల్.డి.ఓ మంజులవాని, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నాగ శిరీష, ఇన్చార్జి ఏవో వాసు నాయుడు, సెక్షన్ సూపరిండెంట్స్, కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి : విప్లవ వీరుడు, స్వాతంత్ర్య దీప్తి అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఘనంగా నివాళి అర్పించారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, పూలమాలలు వేసి, పుష్పాభివందనలు సమర్పించి, మౌనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు ఎస్పీలు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం సాయుధ పోరాటమే మార్గమని నమ్మిన అల్లూరి బ్రిటీష్ శాసనాన్ని ధైర్యంగా కుదురుతున్నారని అన్నారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడి, వారికి చైతన్యం కలిగించిన ఈ మహానుభావుడు భారత స్వాతంత్ర్య పోరాటానికి మార్గదర్శకుడిగా నిలిచారు. 1924 మే 7న బ్రిటీష్ గోలీలకు బలైపోయినా, ఆయన త్యాగం, ధైర్యం, దేశభక్తి చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందన్నారు. ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, రమేష్, గఫూర్, ఎస్సైలు ప్రసాద్, శిరీష, అంజిబాబు, విశ్వనాథం, మదీనా వల్లి, సహా ఇతర అధికారులు, సిబ్బంది పుష్పార్చనలు చేశారు. కార్యక్రమం ద్వారా, అల్లూరి త్యాగాలెంతో గొప్పవని, స్వాతంత్ర్య పోరాట యోధుల నుంచి ప్రేరణ పొందాల్సిన అవసరం ఉందని పోలీసు శాఖ పునరుద్ఘాటించింది.

యస్.రాయవరం : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మండలంలో గుర్రాజుపేట, ధర్మవరం, లింగరాజు పాలెం తదితర గ్రామాల్లో అల్లూరి సీతారామరాజుకి నివాళులర్పించారు. గుర్రాజుపేట గ్రామంలో మాజీ సర్పంచ్ సాగి మధువర్మ ఆధ్వర్యంలో సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నిబంధనలకు విరుద్ధంగా నడిచే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-అనకాపల్లి : ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలను నడుపుతూ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.అప్పారావు నాయుడుకి బుధవారంవినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శులు బి.బాబ్జి, జి ఫణీంద్రకుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధన ఏమాత్రం లెక్కచేయకుండా సెలవు దినాలలో కూడా పాఠశాలలను నడుపుతూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ ధనార్జనే ధ్యేయంగా భావించి పాఠశాలలను నడుపుతున్నారని. పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై అనేకసార్లు గతంలో వినతి పత్రం ద్వారా విన్నవించుకున్న విద్యాశాఖ అధికారులు స్పందించలేదని కనీసం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలపై చర్యలు తీసుకొని ఇటువంటి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని అన్నారు. లేని ఎడల పెద్ద ఎత్తున విద్యార్థి, విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు పార్కు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

విశాలాంధ్ర-గొలుగొండ : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు సమాధుల ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అనకాపల్లి ఎంపీ రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ తెలిపారు. అల్లూరి 13 వ వర్ధంతి సందర్భంగా ప్రకటన విడుదల చేశారు. అల్లూరి వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ అల్లూరి స్ఫూర్తిని మనమందరం పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు గిరిజనులు పట్ల బ్రిటిష్ పాలకులు చూపించిన క్రూరత్వాన్ని అల్లూరి ఎదిరించిన తీరు స్ఫూర్తిదాయకమన్నారు గిరిజనుల కోసం తన ప్రాణ త్యాగం చేశారని ఆయన గుర్తు చేశారు. కృష్ణ దేవి పేటలో ఉన్న అల్లూరి సమాధుల ప్రాంతాన్ని గత వైసిపి ఐదేళ్ల పాలనలో ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు అధికారంలో ఉన్నప్పుడు అల్లూరుపారుకు అభివృద్ధికి 1.5 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్లు అప్పటిమంతులు ప్రకటించారు కానీ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. ఓటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అల్లూరి జయంతి సందర్భంగా ఎంపీ నిధుల నుండి పార్కులో అభివృద్ధి పనులు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో త్వరలో ఆ నిధులతో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అలాగే అల్లూరి స్మారక ప్రదేశాలన్నింటిని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. పహల్గాం ఉగ్రవాదికి బదులుగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సింధూర పేరుతో పాకిస్థాన్లోని ఉగ్ర స్థావరాల లక్ష్యంగా త్రివిధ దళాలు సమన్వయంతో దాడులు చేయడం పట్ల దేశవ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు బ్రిటిష్ పాలకుల పునర్థాన్ని ఎదిరించిన మన్యం వీరుడు అల్లూరి నేటికీ మన జీవిత దళాల సైన్యం రూపంలో మనతోనే ఉన్నారని తెలిపారు నేడు పాకిస్తాన్ మీద జరిగిన దాడిలే దానికి సాక్ష్యం అని పేర్కొన్నారు భారత భద్రత బలగాలు కోసం దేశమంతా ప్రార్థిస్తుందని అందరం ఐకమత్యగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని సైన్యానికి మద్దతుగా కలసి నిలబడతామంటూ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా శుభాభినందనలు సీఎం రమేష్ తెలియజేశారు.

ఎల్.బి.పి అగ్రహారంలో విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

- పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే...
- మృతుడి బంధువుల ఆందోళనతో కేసు నమోదు చేయాలి
- ప్రజాసంఘాల డిమాండ్

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలోని ఎల్బీపీ అగ్రహారం గ్రామపంచాయతీ పరిధిలో పామాయిల్ ఫ్యాక్టరీ లో కూలిగా పని చేస్తున్న వళ్ళ అప్పన్న యువకుడు విద్యుత్ షాక్ గురై మృత్యువాత పడ్డాడు. మృతుడికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం కల్పించాలని, మృతుడి కుటుంబంలో ఒకరికి ఫ్యాక్టరీలో ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఫ్యాక్టరీ ఎదుట మృతుడి బంధువులు,సిఐటియు డిమాండ్ చేసింది ఘట్నా స్థలాన్ని జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు ఎస్ వి నాయుడు పి సాంబశివరావు ఆర్ దేవుడు నాయుడు లు ఘటనా స్థలంలో మృతుని వారి కుటుంబ సభ్యుల్ని ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు ఫ్యాక్టరీ ఆవరణలో జరిగిన మీడియా సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ పదేళ్లుగా పని చేస్తున్న అల్లా అప్పన్న అతి చిన్న వయసులోనే ఫ్యాక్టరీ అజాగ్ర జాగ్రత్త భద్రతా ప్రమాణాల లోపంతో మృతి చెందాడని అప్పన్న భార్య 8 నెల నెలల గర్భిణీ గా ఉందని అత్యంత పేద కుటుంబంలో జీవిస్తున్న వీరికి యాజమాన్యం కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఘటనపై సముద్ర విచారం జరపాలని భద్రతా ప్రమాణాలు పాటించిన యాజమాన్యంపై ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ ఇతర అధికారులు ఎవరూ కూడా కనీసం గా అప్పటివరకు ఫ్యాక్టరీని సందర్శించలేదని అధికారులు వెంటనే ఘటనపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

రాత్రి, పగలు తేడా లేకుండా లక్ష్మీపురం పెద్ద చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు

- అధికార పార్టీ అండదండలతో రెచ్చిపోతున్న మట్టి మాఫియా దర్జా భూ కబ్జాలు
- చివరి ఆయకట్టుకు నీరందక అల్లాడిపోతున్న రైతాంగం

విశాలాంధ్ర-చోడవరం : అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని లక్ష్మీపురం పెద్ద చెరువులో రాత్రి పగలు తేడా లేకుండా మట్టి మాఫియా రెచ్చిపోతున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చెరువు చుట్టూ వేసిన చెలియల గట్టును కూడా అక్రమార్కులు వదలకుండా తవ్వేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అక్రమ మట్టి తవ్వకాలు, మైనింగ్ మాఫియా పై అడుగడుగునా మండల అధికారులు అడ్డుకట్ట వేస్తున్నప్పటికీ, అధికార పార్టీ ఎమ్మెల్యే, నాయకులు అక్రమార్కులకు కొమ్ముకాస్తూ, అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రకృతి వారసత్వ సంపదను కాపాడవలసినటువంటి ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే అక్రమార్కులకు భరోసా ఇస్తుండడంతో చోడవరం లో మాఫియా గ్యాంగ్ రెచ్చిపోతున్నారు. అక్రమ మట్టి తవ్వకాలు, భూ ఆక్రమణలతో చివరి ఆయకట్టుకు నీరు అందక రైతాంగం తల్లడిల్లి పోతున్నారు. జిల్లాలోని పెద్ద సాగునీటి వనరుల్లో ఒకటైన దామునాపల్లి రెవిన్యూ సర్వేనెంబర్ 38, 39, లక్ష్మీపురం సర్వేనెంబర్ 219 లలో సుమారు 620 ఎకరాలు విస్తీర్ణంలో పెద్ద చెరువు ఉంది. చెరువు ఆయకట్టు క్రింద సుమారు 1600 ఎకారాలు సాగు అవుతోంది. ఇందులో సుమారు 200 ఎకరాలకు పైగా దురాక్రమణకు గురి అయినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెరువు పుష్కలంగా ఉంటే రెండు పంటలు పండించే వారమని అన్నదాతలు చెబుతున్నారు. చెరువు గర్భం దురాక్రమణకు గురి కావడంతో చివరి ఆయకట్టుకు నీరు అందక ఖరీఫ్ తోనే సరిపెట్టాల్సి వస్తుందని రైతన్నలు ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, ఉన్నత ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి చెరువు గర్భంలో దురాక్రమణదారులను తొలగించి, చెరువులో అక్రమ మట్టి తవ్వకాలను నిలుపుదల చేసి, చివరి ఆయకట్టుకు సాగు నీరు అందేలా చర్యలు చేపట్టవలసిందిగా అన్నదాతలు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

పీ 4 సర్వేను వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

విశాలాంధ్ర-అచ్యుతాపురం : పీ4 సర్వేను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఆయన నియోజక వర్గంలో ఉన్న అన్ని శాఖల అధికారులుతో పీ4 సర్వేపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడం, జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో వున్న 20శాతం మందిని గుర్తించి పేదరికాన్ని దూరం చేయడం లక్ష్యమన్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టిన పీ4 సర్వేను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన వేమగిరి రోడ్డు

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో వేమగిరి రోడ్డు శిథిలావస్థకు చేరుకుంటుంది. యస్ .రాయవరం నుంచి యలమంచిలి వేళే మార్గంలో సైతారుపేట తరువాత జంక్షన్ నుంచి వేమగిరి మీదుగా యలమంచిలి మండలం పులపర్తి వరకు పంచాయతీరాజ్ రోడ్డు ఉంది. అయితే గత కొద్ది రోజులుగా రోడ్డు మరమ్మతులు చేయకపోవడంతో పెద్ద గోతులు ,పలు చోట్ల దెబ్బతిన్నాయి .దీంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు విన్నవించినా అధికారులు పట్టించు కోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఆటో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి

నక్కపల్లి రూరల్ సీఐ ఎల్.రామకృష్ణ

విశాలాంధ్ర-యస్.రాయవరం : ప్రయాణం సమయంలో ఆటో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని నక్కపల్లి రూరల్ సీఐ ఎల్.రామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలో ముఖ్య వ్యాపార కేంద్రమైన అడ్డరోడ్డులోని ఆటో డ్రైవర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ప్రయాణికులను తీసుకుని వేళ్లాలని, రికార్డులు సక్రమంగా ఉండాలి సూచించారు. నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-కశింకోట : మండలంలోని తాళ్లపాలెం రామాలయంలో బుధవారం సాయి రాజా వెల్ఫేర్ ట్రస్ట్ తాళ్లపాలెం ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారి సహాయ సహకారాలతో ఉచిత నేత్ర వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక బిజెపి నాయకులు గల్లారాజు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కంటి లోపంతో పాటు కంటి వ్యాధులు దూరం అవుతాయి అన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చిన్నప్పటినుంచి కంటిపట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఆటలు ఆడుతున్న సమయంలో కంటి వట్ల జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. కంటి లోపాలు రాకుండా పాలు గుడ్డు ఆకుకూర క్యారెట్ పౌష్టికాహారాలు ఆహారంలో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిన ఈ వైద్య శిబిరంలో 56 మందికి కంటి వ్యాధులకు వైద్య నిపుణులు డాక్టర్ జాక్సన్ వైద్య పరీక్షలు నిర్వహించి 31 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. వారిని శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక వాహనం ద్వారా పంపించనున్నట్లు సాయి రాజా వెల్ఫేర్ ట్రస్ట్ అధినేత పూసర్ల రాజా తెలిపారు. వీరికి ఆపరేషన్ అనంతరం పరీక్షలను సాయి రాజా వెల్ఫేర్ ట్రస్ట్ కంటి ఆసుపత్రి తాళ్లపాలెంలో నిర్వహిస్తామని రాజా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఇన్చార్జ్ అశోక్ కుమార్, సతీష్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-చీడికాడ : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయది కారిణి యం.యస్.యల్.జోగేశ్వరి ఆధ్వర్యంలో వేసవి ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా 13మంది విద్యార్థులకు ప్రతిరోజూ వార్తపత్రికలు చదవడం వలన వచ్చే ఉపయోగాలు గురించి వివరించారు. అనంతరం వారిచే ఆటలు ఆడించారు ఈ కార్యక్రమంలోరిసోర్స్ పర్సన్ యం ప్రసాద్ మాస్టారు. విద్యార్థులుపాల్గున్నారు. 13మంది విద్యార్థులు హాజరయ్యారు.

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయాల కోసం పోరాడాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శులు మాకిరెడ్డి రామానాయుడు, రాజాన దొరబాబు

విశాలాంధ్ర-గొలుగొండ : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని తీసుకొని యువత ముందుకు సాగాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకట రమణ అనకాపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా గొలుగొండ మండలం చోద్యం సెంటర్లో ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బాలేపల్లి వెంకటరమణ రాము నాయుడు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1917లో ఉమ్మడి విశాఖ జిల్లా కృష్ణ దేవి పేట మన్యంలోకి అడుగు పెట్టారన్నారు మన్యం ప్రజల దీనస్థితులను గుర్తించి బ్రిటిష్ అధికారుల నిరంతర సరియులకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పిలుపునిచ్చారన్నారు. దాంతో అల్లూరి ప్రధాన అనుచరులు గాం గంటం దొర, తోటి అనుచరుల సాయంతో బ్రిటిష్ అధికారులపై విప్లవానికి అల్లూరి తెరతీసారని అన్నారు 1922లో ఆగస్టు 22న చింతపల్లి పోలీస్ స్టేషన్పై తొలిసారి దాడి చేశారని 23న కృష్ణ దేవి పేట పోలీస్ స్టేషన్ , తూర్పుగోదావరి జిల్లా రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పై దాడి చేశారని తెలిపారు. ఈ మూడు స్టేషన్లపై దాడి ద్వారా భారీగా ఆయుధాలను సేకరించి విప్లవం ప్రారంభించారని తెలిపారు అక్కడ నుంచి వరుస పెట్టి పోలీస్ స్టేషన్లో పై దాడులు చేస్తూ బ్రిటిష్ అధికారుల గుండెల్లో రైలు పరిగెత్తించారని తెలిపారు ఈ విప్లవాన్ని అణచవేయాలని బ్రిటిష్ ప్రభుత్వం మన్యంలో ముమ్మర చర్యలు చేపట్టి అల్లూరి అనుచరులను అనేక మందిని చంపేశారని అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వ ప్రజలకు పెడుతున్న కష్టాలను చూడలేని అల్లూరి ప్రాణత్యాగానికి సిద్ధపడ్డాను అన్నారు 19 24 మే 7న మంప సమీపన స్వయంగా లొంగిపోయారని తెలిపారు సీతారామరాజు పై పగతో రగిలిపోతున్న బ్రిటిష్ అధికారులు ఆయనను చింత చెట్టుకు కట్టి కాల్చి చంపారని తెలిపారు మే 8న రాజు అనుచరులు ఆయన భౌతికాయాన్ని కృష్ణ దేవి పేటకు తీసుకువచ్చి తాండవం అనేది పక్కన దహన క్రియలు జరిపారన్నారు అల్లూరి సీతారామరాజు కలలగన్న స్వతంత్రం ఆయన ఆత్మ త్యాగం చేసిన నేటి పాలకుల పరిపాలన బ్రిటిష్ ప్రభుత్వం కన్నా ప్రజలను పీల్చుకొని పరిపాలన సాగిస్తున్నారన్నారు తప్ప దేశ రాష్ట్ర సంపద అందని ద్రాక్ష లాగా పరిపాలన చేస్తున్నారని ఎద్దేవ చేశారు.

అనకాపల్లి : అల్లూరి సీతరామరాజు 101 వ వర్ధంతి సందర్భంగా జిల్లా సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ. బ్రిటిష్ పరిపాలనలో గిరిజనులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా విరోచిత పోరాటాలు నిర్వహించి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అల్లూరి ఆశయాలు సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి ఏళ్ళు గడుస్తున్న గిరిజనుల జీవితాల్లో మార్పు లేదని అన్నారు. ఆయన ఏ ఆశయాల కోసం ప్రాణాలు అర్పించారో ఆ ఆశయాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించి పరిపాలన కొనసాగిస్తున్నారు. అల్లూరి స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిరంతరం గిరిజనులు, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి విరోచిత పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తున్నాందన్నారు. కాబట్టి అల్లూరి సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తితో గిరిజనులకు పేద ప్రజలకు అండగా ఉంటూ అల్లూరి సీతారామరాజు ఆశయాల సాధనకై పోరాటాలు నిర్వహిస్తామని దొరబాబు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. వనేంద్ర, సీపీఐ జిల్లా సమితి సభ్యులు వియ్యపు రాజు, సీపీఐ సీనియర్ నాయకులు కోరిబిల్లి శంకరరావు, పోతురాజు, సూరిబాబు, జీవీ రావు, బాబ్జి, జగదీష్, పప్పల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలుగా బూసి పరమేశ్వరి ఎన్నిక

విశాలాంధ్ర-పరవాడ : సీపీఐ అనకాపల్లి జిల్లా కార్య వర్గ సభ్యురాలిగా బూసి పరమేశ్వరి ఎన్నికయ్యారు. ఈ నెల 5,6వ తేదీల్లో యలమంచిలిలో జరిగిన ఆ పార్టీ జిల్లా రెండో మహాసభల్లో సభ్యులు ఆమెను ఎన్నుకున్నారు. పరమేశ్వరి ఇప్పటికే జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శిగా కమ్యూనిస్టు పార్టీకి సేవలు అందిస్తున్నారు. పార్టీకి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ స్థానం దక్కడం అభినందనీయమని పలువురు అభినందించారు. మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల, సిపిఐ నాయకులు ఎల్లేటి శ్రీనివాస్, ఆనంద్, పరవాడ సిపిఐ సభ్యులు ఎన్.అనూరాధ, జి.విజయలక్ష్మి, కె.లక్ష్మి, జి.తులసి తదితరులు ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

సీపీఐ జిల్లా సమితి సభ్యునిగా వియ్యపురాజు

విశాలాంధ్ర-అనకాపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా 2వ మహాసభలు ఎలమంచిల్లో ఈనెల 5, 6, 7 జరగగా జిల్లా సమితి సభ్యునిగా బియ్యపు రాజును ఎన్నుకున్నారు. ఎన్నిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా పార్టీ నాకు ఇచ్చిన బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలియజేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితికి విప్లవాభి వందనాలు వియ్యపురాజు తెలిపారు. కూటమి ప్రభుత్వం తక్షణమే సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని అలానే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చాక మరో మాటతో ప్రజలను, మోసం చేస్తున్నాయని అన్నారు. ఇలాంటి అబద్ధపు హామీలతో మాయ మాటలతో ఎంతోకాలం అధికారంలో ఉండలేరని ప్రజలు తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అనకాపల్లి సీపీఐ కార్యదర్శిగా మాకిరెడ్డి రామానాయుడు

విశాలాంధ్ర-గొలుగొండ : భారత కమ్యూనిస్టు పార్టీ అనకాపల్లి జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా మాకిరెడ్డి రామానాయుడు నియమించడంతో పార్టీ బలోపేతం అవుతుందని సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మేక సత్యనారాయణ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని ఉన్న వ్యక్తులకు పార్టీ ఎప్పుడు కూడా సమునిత స్థానం కల్పిస్తుందని ఆయన అన్నారు. అనకాపల్లి జిల్లా కార్యదర్శిగా మాకిరెడ్డి రామనాయుడు, సహాయ కార్యదర్శిగా రాజాన దొరబాబు అలాగే కార్యవర్గ సభ్యులకు గొలుగొండ మండల ప్రతినిధులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. అభినందనలు తెలియజేసిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి గుడాల రామకృష్ణ మేక భాస్కరరావు మర్రి బాబులు కూడా దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ భీమవరంలో 30.74 ఎకరాల డీ-పట్టాలు రద్దు

ఆక్రమణల తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన తహసిల్దార్ లక్ష్మి

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలోని ఆర్.బీ. వరం గ్రామపంచాయతీ పరిధిలో చిన బీ. వరం రెవెన్యూలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అమ్మకాలు చేపట్టిన సుమారు 30.74 ఎకరాల విస్తీర్ణం గల డీపట్టా భూములకు పట్టాలు రద్దు చేసినట్లు మండల తహసీల్దారు ఎం.లక్ష్మీ తెలిపారు. ఈ భూమిని గతంలో కొనుగోలు చేసిన అనకాపల్లికి చెందిన కడియాల రాజేశ్వరరావు జిల్లా కలెక్టర్కు సర్వహక్కులను వదులుకుంటూ గత నెలలో డాక్యుమెంట్లు సమర్పించారని దీనిపై సమగ్ర విచారణ జరిపి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు పిఓటి నిబంధనలో అతిక్రమణ జరగడంతో పట్టాలు రద్దు చేశామని, ఇదే అదునుగా గ్రామానికి చెందిన కొంతమంది రాత్రికి రాత్రే ఈ భూములలో పాకలు నిర్మించడం జరిగిందని స్థానిక విఆర్ఓ సహకారంతో ఆక్రమణదారులు నిర్మించిన పాకలను తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని తాసిల్దార్ లక్ష్మీ తెలిపారు.

గ్రామ పార్టీ అధ్యక్షుడిగా పైల సూరిబాబు

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా పైల సూరిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు కలిసి పైల సూరిబాబును ఎన్నుకోవడం జరిగింది. గతంలో పైల సూరిబాబు తెలుగుదేశం పార్టీ రైతు విభాగంలో పనిచేయడం జరిగింది. సూరిబాబు మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తూ, అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్తానని అన్నారు. ఉపాధ్యక్షుడిగా అప్పిరెడ్డి కొండబాబు, ప్రధాన కార్యదర్శిగా లంకా కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పారుపల్లి

కొండబాబు ,నేతలు విజయ్ కుమార్, తెలుగు యువత అధ్యక్షుడు శెట్టి లోవ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి

విశాలాంధ్ర - అనకాపల్లి: పట్టణంలో 1925లో స్థాపించిన 100 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘం ఆధ్వర్యంలో వైశాఖ మాస శుద్ధ దశమి బుధవారం ఆలయంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం మహోత్సవాల ఘనంగా జరిగాయి.

తెల్లవారుజామున అమ్మవారి పల్లకి ఊరేగింపు శ్రీ అమ్మవారి నామ భజన సంకీర్తనలతో, మేళ తాళాములతో వైభవంగా తిరువీధి మహోత్సవం జరిగింది. నిత్య ప్రార్థనలు, గోపూజ, శ్రీ నగరేశ్వర స్వామి శ్రీ జనార్ధన్ స్వామి వారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఆలయ ముఖ మండపంలో శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తికి భక్తులచే బియ్యాభిషేకం, శ్రీ అమ్మవారికి లక్ష మల్లెపూలతో అర్చన, సామూహిక లలిత సహస్ర నామ స్తోత్ర పారాయణం, భారీ అన్న సమారాధన, ఆలయం చుట్టూ వెండి రథంపై అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని తో 102 రకాల స్వీట్లు తో ప్రదర్శన జరిగింది, శ్రీ అమ్మవారికి ఊంజల్ సేవ, కోలాటము . ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణకుమార్, కార్యదర్శి, కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ వువ్వల శ్రీనివాసరావు, భక్తులు తదిరులు పాల్గొన్నారు.

సబ్బవరం: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా సబ్బవరం రూరల్, ప్రగతి సబ్బవరం ఆధ్వర్యంలో మండలంలోని ఇరువాడ శివాలయం ప్రాంగణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మహిళలుచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం సుమారు 50 మంది భక్తులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్ పర్సన్ బండారు వెంకట నాగ రామారావు, సబ్బవరం రూరల్ క్లబ్ ప్రెసిడెంట్ దంగేటి సంతోష్ గుప్త, సెక్రటరీ దంగేటి సన్యాసిరావు, ట్రెజరర్ నున్న సతీష్, ప్రగతి సబ్బవరం ప్రెసిడెంట్ మాచేపల్లి సత్యనారాయణ, సెక్రటరీ దంగేటి వెంకటేష్, ట్రెజరర్ గుంపిన ప్రసాద్, రూరల్ క్లబ్ సభ్యులు, ప్రగతి సబ్బవరం సభ్యులు పాల్గొన్నారు.

అనకాపల్లి చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరాలు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని గవర్ల అనకాపల్లి గ్రామంలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వేసవి విజ్ఞాన శిబిరాలు అనకాపల్లి చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల7వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరిగే ఈ ఈ విజ్ఞాన శిబిరంలో మధ్యాహ్నం మూడు నుండి ఐదు గంటల వరకు క్లాసుల నిర్వహింపబడతాయని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు ఆలమహేశ్వరరావు తెలిపారు పిల్లలకు మెదడుకు మేత సైన్స్ సంగతులు మ్యాజిక్స్ డ్రాయింగ్ పోటీలు సైన్స్ కథలు నేర్పబడతాయని తెలిపారు 11 ఆదివారం ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో తోటాడ పంచాయతీ కార్యదర్శి సిహెచ్ శ్రీలక్ష్మి సుడోకో మాస్టర్ వెంకట్రావు అనకాపల్లి చిల్డ్రన్స్ క్లబ్ ఆర్గనైజర్ బి.ఉమా మహేశ్వరరావు, అళ్ల నాగేశ్వరరావు పి.మురళీకృష్ణ, రాపేట పరమేష్, పి.భాగేశ్వరరావు కే. నారాయణ ఏ. రామలక్ష్మి, నెహ్రూ యూత్ క్లబ్ సుందరయ్య విజ్ఞాన కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఉచిత యోగ వేసవి శిబిరం

విశాలాంధ్ర - యలమంచిలి: ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ జీవన కళ నిర్వాహకులు పరమ పూజ శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ ఆశీస్సులతో ఉచిత యోగ వేసవి శిబిరం ఫ్రీ యోగా సమ్మర్ క్యాంప్‌ని నిర్వహిస్తున్నామని మల్ల రాము, సూరి అప్పారావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల చేతన శిబిరం ద్వారా సూర్య నమస్కారములు, ప్రాణాయామ, ధ్యానము, జ్ఞానము, గురించి విషయాలు ఉండనున్నాయని అన్నారు. ఇందువలన మంచి ఆరోగ్యం ఏకాగ్రత, జ్ఞాపక శక్తి, పెరగడానికి సహాయం అవుతుందని నాయకత్వ లక్షణాలు, మంచి నడవడిక, అందరితో కలవడం, ధైర్యంగా మాట్లాడటం, అలవాటవుతుంది అని తెలిపారు. మే 13వ తారీఖున శ్రీశ్రీ రవిశంకర్ జన్మదినం పురస్కరించుకొని ఉదయం 7 గంటల నుండి 8 వరకు స్థానిక వేద పాఠశాలలో ఈనెల 13వ తేదీ ప్రారంభమై నుండి 28వ ముగిస్తుందని యోగా టీచర్ రాము అన్నారు. ఈ కార్యనిర్వకులు స్థానిక వేద పాఠశాల మూర్తి సహకారంతో కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు. మరిన్ని వివరాలకు యోగా టీచర్ పీజీ ఇన్ యోగ మల్ల రాము 9247272807 సంప్రదించవలసినదిగా కోరారు.

సామాన్యుడి గళం వినిపించేందుకే జనవాణి

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

విశాలాంధ్ర-రాంబిల్లి: నియోజకవర్గ పరిధిలోని ప్రతి సామాన్యుడి గళం వినిపించేందుకు ప్రజలు జనవాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సూచించారు. బుధవారం రాంబిల్లి మండలం వెంకటాపురం గ్రామంలో గల నియోజకవర్గ కేంద్ర జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో రాంబిల్లి మండల ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఎమ్మెల్యే విజయ్ కుమార్ నేరుగా వినతులు స్వీకరించారు. భూ సమస్యలు,శాంతి భద్రతలు,కుటుంబ సమస్యలు,కొత్త ఫించన్లు,రేషన్ కార్డులు తదితర అంశాలపై సుమారు 100కు పైగా అర్జీలు వచ్చాయని,ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. కొన్ని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగ నాయకులు, ఎంపిడిఓ జయలలిత,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఇతర ప్రభుత్వ సిబ్బంది,రాంబిల్లి మండల జనసేన, టీడీపీ అధ్యక్షులు పప్పల నూకన్న దొర, వసంతవాడ దిన్ బాబు,మామిడివాడ జనసేన నాయకులు బద్ది మహేష్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి

విశాలాంధ్ర-మునగపాక: స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో అల్లూరి విగ్రహానికి రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆదారి మంజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ సూరిశెట్టి రాము,పంచాయతీ వార్డు మెంబర్ జగన్,టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు పీవీ రమణ,ఉపాధ్యాయులు,సచివాలయ సిబ్బంది,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రాంబిల్లి: మండల కేంద్రంలో అల్లూరి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బుధవారం ఈ

సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవుడు నాయుడు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో మనం నేడు కార్మికులు, రైతులు, పేదల సమస్యల మీద పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సీతారామరాజు రాజుగా పుట్టినా, తన జీవితాన్ని, ఆదివాసి ముద్దుబిడ్డల కోసం, అణగారిన ప్రజల కోసం, దేశ స్వాతంత్రం కోసం, అతి చిన్న వయసులో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలిచి పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలు సాధించడం కోసం ఈనెల 20న జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సంఘం అధ్యక్షులు, భూపతి అప్పారావు, సంఘ సభ్యులు సిహెచ్ గంగరాజు,వై రాము, జి.తాతారావు, ధోని కాసియా, కృష్ణ, రాజు, ముఠా కార్మికులు పాల్గొని నివాళులర్పించారు.

గొలుగొండ: దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న మహనీయుడు అల్లూరి సీతారామరాజు సమాధులు తమ ప్రాంతంలో ఉండడం తమ అదృష్టమని వైఎస్ఆర్సిపి అనకాపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఏఎల్ పురం సర్పంచ్ లోచల సుజాత తెలియజేశారు. అల్లూరి సీతారామరాజ 101వ వర్ధంతి సందర్భంగా అల్లూరు పార్కులో ఆయన సమాధులకు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లోచలసుజాత మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని

గడగడలాడించి మన్యప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి అల్లూరి అని కొనియాడారు. ఆయన చరిత్ర నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన అడుగుజాడల్లో యువత పయనించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మామిడి కృష్ణ. వార్డు మెంబర్ కాళ్ళ శ్రీదేవి. చిటికెల వివేకానంద. కుండల పెదబాబులు. లక్ష్మణ్. తామరపల్లి శివ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం: అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బుధవారం మోసయ్యపేటలో అల్లూరి విగ్రహానికి జన విజ్ఞాన వేదిక నాయకులు మారిశెట్టి వెంకట అప్పారావు మాస్టారు పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం కోసం 27 సంవత్సరాల వయసులోనే ప్రాణాలను పణంగా పెట్టారని బ్రిటిష్ పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసిన మన్యం విప్లవ వీరుడు బ్రిటిష్ పాలకులను గడగడలాడించాడన్నారు . అల్లూరి స్ఫూర్తితో మన దేశాన్ని కాపాడుకొని , దేశ ప్రజలందరకి సమాన అవకాశాలు విద్యా , వైద్యం , ఉపాధి వంటివి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని వాటి సాధన కోసం ఐక్యంగా పోరాడాలన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము, మండల కన్వీనర్ కే. సోమనాయుడు , యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో సివిల్ మాక్ డ్రిల్

- అత్యవసర సమయాల్లో స్పందనపై అవగాహన

విశాలాంధ్ర - పరవాడ: అత్యవసర సమయాల్లో కార్మికులు, పౌరులు ఎలా స్పందించాలనే దానిపై అవగాహన కల్పించి, వారిని సమాయత్తపరిచేందుకు గాను బుధవారం సింహాద్రి ఎన్టీపీసీలో సివిల్ మార్క్ డ్రిల్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్టీపీసీ సంకల్ప్ భవనంలో సాయంత్రం ఈ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ జన మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు పరిశ్రమలలో ఈ సివిల్ మార్క్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కార్మికులంతా అప్రమత్తతో ఉండాలని, అధికారులు సూచనల మేరకు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్, రెవెన్యూ డివిజన్ అధికారి షేక్ ఆయిషా, వైద్య శాఖాధికారి శాంతి ప్రభ మాట్లాడుతూ వారి శాఖలకు సంబంధించి పూర్తి సహకారం అందిస్తామన్నారు, అత్యవసర సమయంలో సమన్వయంతో పనిచేసి ప్రాణ ఆస్తి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సింహాద్రి ఎన్టీపీసీ సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ రాజ్ సింగ్, అసిస్టెంట్ కమాండ్ రాజ్ కుమార్, జి డి.ఇన్స్పెక్టర్ అప్పలస్వామి, ఫైర్ ఇన్స్పెక్టర్ శుభంకర్ సర్కార్, రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా యుద్ధ వాతావరణం క్రియేట్ చేసారు. సైరన్ మోతలు, కరెంటు నిలిపివేత, పౌరుల తరలింపు, యుద్ధం జరిగితే ఎలా తమను తాము రక్షించుకోవాలనే విషయంపై కార్మికులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కసరత్తులో భాగంగా సిబ్బందికి శిక్షణ, అవగాహన కల్పించారు. వైమానిక దాడి హెచ్చరిక సైరన్ మోగినప్పుడు ఎలా స్పందించాలి, విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు (బ్లాక్ అవుట్) తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స కోసం ఉంచుకోవాల్సిన అత్యవసర వస్తువులు, మందుల గురించి వివరించారు. శత్రుదాడుల సమయంలో పౌరులు, విద్యార్థులకు స్వీయ రక్షణలో శిక్షణ ఇవ్వడం, క్రాష్ బ్లాక్ అవుట్ చర్యలను అమలు చేయడం, కీలకమైన మౌలిక సదుపాయాలను ముందస్తుగా లభ్యపెట్టడం, యుద్ధ సమయంలో సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లే ప్రణాళికలను నవీకరించడం, రిహార్సల్ చేయడం ఈ డ్రిల్ యొక్క ముఖ్య ఉద్దేశాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి ఏజీఎం సేఫ్టీ తుషార్, డీఎస్పీ పరవాడ విష్ణు స్వరూప్, ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి వెంకటరమణ,సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ రాజ్ సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్, ఇన్స్పెక్టర్స్ అప్పలస్వామి, సుభాన్కర్ సర్కార్, రాజేష్ కుమార్, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, పోలీస్ శాఖ స్పాట్ టీం పాల్గొన్నారు.

బీసీలకు కుట్టు మిషన్ల శిక్షణ పేరుతో కూటమి సర్కారు భారీ దోపిడీ

విశాలాంధ్ర-మునగపాక: రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన తరగతుల వారికి కుట్టు మిషన్ల శిక్షణ పేరుతో,పేద ప్రజలకు మరోమారు నయవంచన పాలనను అందిస్తున్న కూటమి ప్రభుత్వం ఏకంగా 230 కోట్లు భారీ అవినీతికి తెరలేపిందని యలమంచిలి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బొడ్డేడ చెల్లియ్యనాయుడు ఆరోపించారు. మండల కేంద్రమైన మునగపాక వైసీపీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ బీసీ కార్పోరేషన్ నిధులతో కుట్టు శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా మహిళా కుట్టు శిక్షణలు ప్రారంభించి వెనుకబడిన సామాజిక వర్గాల నిధులను లూటీ చేయడానికి కుట్టు మిషన్ల శిక్షణ నిదర్శనమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మంది లబ్దిదారులను ఎంపిక చేసి ప్రతీ ఒక్కరికి కుట్టు మిషన్కు రూ.4,300 శిక్షణకు రూ.3వేలు చెల్లిస్తున్నారని,లక్ష మంది లబ్దిదారులకు రూ.73 కోట్లు ఖర్చు అవుతుందని,అయితే టెండర్లు రూ.230 కోట్లకు ఎలా ఆహ్వానించారని ప్రశ్నించారు. దీంతో కేవలం కుట్టుమిషన్లు,శిక్షణ పేరిట రూ.167 కోట్లు ప్రజాధనాన్ని కూటమి నాయకులు స్వాహా చేస్తున్నారన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తామని,నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి యువత ఓట్లు కొల్లగొట్టారని,పింఛన్లు,రేషన్ కార్డులు,పక్కా ఇళ్ల నిర్మాణం ఎక్కడని ప్రశ్నించారు. కుట్టు శిక్షణపై పూర్తిస్థాయిలో విచారణ చేసి ప్రజాధనానికి రక్షణ కల్పించాలని కోరుతూ మునగపాక మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పిల్లి అప్పారావు,మునగపాక జడ్పిటిసి సభ్యులు పెంటకోట సోము సత్యనారాయణ,మండల వైసీపీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు,మునగపాక ఎంపిటిసి బోడకుర్తి గణేష్,మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు బొడ్డేడ లిల్లీ,అరబుపాలెం ఎంపిటిసి బొడ్డేడ బుజ్జి పాల్గొన్నారు.

పాయకరావుపేటలో టీడీపీ సమావేశం

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో పట్టణ బూత్ కన్వీనర్, కో కన్వీనర్, మండల సబ్ కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీ విశ్వనాథ్, చించలపు ప్రదీప్, చింతకాయల రాంబాబు, యాళ్ల వరహాల బాబు, మజ్జూరి నారాయణ రావు, చిక్కాల శ్రీను, జూరెడ్డి ప్రసాద్, మలిపెద్ది వెంకటరమణ, వేములపూడి అప్పారావు, దువ్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల మండల సమన్వయ కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - సబ్బవరం: ఈనెల 20న దేశవ్యాప్తంగా జరగనున్న కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక దుర్గమాంబ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో కార్మికుల సంఘాల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్త సమ్మెను మే 20న జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు కార్మిక సంఘాల తో మండల సమన్వయ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి,ఆశ, బిల్డింగ్ వర్కర్స్,వ్యవసాయ కార్మిక సంఘం తదితర సంఘాలకు చెందిన నాయకులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు నాయకులు ఉప్పాడ సత్యవతి, సీసీఐటీయూ జిల్లా నాయకులు గొంతిన అప్పారావు, ఎం. గౌరేష్, వి వి రమణమ్మ, కాంతి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

20న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - సబ్బవరం: ఆశలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ల సాధనకై ఈనెల 20న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం కోసం ఆశ వర్కర్లు స్థానిక పి హెచ్ సి వైద్యాధికారి డా. చక్రవర్తి కి సమ్మె నోటీసు అందజేసినట్లు జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక చట్టాలు ప్రతిష్టంగా అమలు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మికులను గుర్తించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని ఆశ వర్కర్లకు సంక్షేమ పథకాల అమలు చేయాలని ఆరోగ్య రంగానికి జీడీపీలో ఆరు శాతం నిధులు కేటాయించాలని,10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఉప్పాడ సత్యవతి, ఆశ యూనియన్ నాయకులు భవాని, దేవి, పార్వతి, రామలక్ష్మి, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

దేవిపురంలో జయదుర్గా అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- సబ్బవరం: విశాఖపట్నం, శ్రీహరిపురం జనతా కోలన నుంచి జయదుర్గా ఆలయ కమిటీ నిర్వాహకులు 28 ఏళ్ల క్రితం దేవపురం గురూజీ శ్రీ అన్నపూర్ణమ్మ సహిత అమృతనందనాథ సరస్వతి చేతుల మీదుగా ప్రతిష్టించబడ్డ జయదుర్గా అమ్మవారికి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా దేవీపురానికి పుట్టింటికి తీసుకొనివచ్చారు. ఇక్కడ వైభవోపేతంగా చీర, సారె పూలు, పండ్లు కానుకగా తేగా గురుమాత సాదరంగా వారిని ఆహ్వానించి, జయదుర్గ అమ్మవార్కి చీర, సారె అహయతులు ఇసి శ్రీయంత్ర మహామేరులో పంచామృత అభిషేకంగా వించి, కుంకసహస్రాక్షి గావించి, సహస్రాక్షి అమ్మవారిచింతన ఆశీనులు చేసి తదుపరి ఖడ్గమాల, లలిత సహస్రనామార్ధనలు గావించారు వచ్చిన అందరికి అన్నదానం గావించి వేదమంత్రాలతో పూజ చేసి అత్మప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవిపురం నిర్వాహకులు కందర్ ప్రభాకర్ పర్యవేక్షణలో జరిగాయి.

భగవద్గీతపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - పాయకరావుపేట: వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు భగవద్గీత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుస్తక పఠనం, లెక్కలు, యోగ పై విద్యార్థులకు బోధనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రఘురామరాజు, గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా లేదు

- పంచాయితీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు
- ఈవోపీఆర్డి సిహెచ్.చంద్రశేఖర రావు

విశాలాంధ్ర - పాయకరావుపేట: చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు పనితీరు మార్చుకోవాలని పలు సార్లు చెప్పిన వినిపించుకోవడం లేదని ఈవోపీఆర్డి సిహెచ్. చంద్రశేఖర రావు తెలిపారు. మండలంలోని పి.యల్.పురం, మంగవరం, అరట్లకోట గ్రామాల్లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద షెడ్ల వద్ద పారామీటర్స్ ప్రకారంగా క్రేపర్స్, వాటర్, ఎలక్ట్రికల్, నాడప్ ఫిట్స్ నిర్వహణ సక్రమంగా లేదని, వర్మీ కంపోస్ట్ పిట్లు మాత్రమే నిర్వహణ జరుగుతుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులకు పలుమార్లు మౌకికం గాను, సమావేశాల ద్వారా హెచ్చరించిన వారిలో మార్పు రాలేదని తెలిపారు.

విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయితీ కార్యదర్శులకు షోకాస్ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మండలంలో గ్రామ పంచాయితీల్లో వేస్తున్న లేఔట్స్ వివరాలు సేకరించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అప్పల శివరాం, మల్లికార్జున చారి, కొండారావు, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.